# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline

మంగళవారం TUESDAY | 17.9.2024

కరీంనగర్ KARIMNAGAR

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 83
వెల (Price) రూ.6.50

పేజీలు: 14 Pages: 14

దివంగత రాజీవ్‌గాంధీ మాజీ ప్రధాని. మహనీయుడు. దేశం కోసం ప్రాణాలర్పించిన నేత. ఆయనను ఇప్పటికే అనేక విధాలుగా గౌరవించుకున్నం. మరింతగా కూడా గౌరవించుకోవచ్చు. అభ్యంతరం లేదు!

కానీ...

రాజీవ్‌గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం? విగ్రహం ఇప్పుడెందుకు? ఇక్కడే ఎందుకు? తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాలని సంకల్పించిన చోటే, పట్టుబట్టి రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టాల్సిన అవసరం ఏమున్నది?

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల తెలంగాణ రాష్ట్రంగా అవతరించింది. ఆ సమున్నత వ్యక్తిత్వాన్ని ప్రతిఫలించే భారీ విగ్రహం అటువైపు! వందలాది అమరుల ఆకాంక్షల ఫలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. వారి సముజ్వల త్యాగాన్ని ప్రజ్వలించే అమర జ్యోతి ఇటువైపు! ఆ రెండింటి మధ్యలో... నాలుగున్నర కోట్ల ప్రజల ఆశలను నెరవేర్చాల్సిన పాలకుల కొలువు సచివాలయం. తరతరాలపాటు ఆ సచివాలయంలో కూర్చునే ఏలికలు... అంబేద్కర్ ఆశయాలను, అమరుల త్యాగాలను మరువకుండా, తెలంగాణ స్ఫూర్తి అనే కర్తవ్యం కనుమరుగు కాకుండా పరిపాలించాలనే సందేశం ఇచ్చే సదుద్దేశంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంకల్పించారు. కానీ రేవంత్ ప్రభుత్వం హైదరాబాద్‌లో వేరే స్థలమే లేనట్టు, మరే సంస్థకూ రాజీవ్ పేరు లేనట్టు, భాగ్యనగరంలో ఇంకెక్కడా ఆయన విగ్రహం పెట్టలేమన్నట్టు.. సచివాలయానికి-అమర జ్యోతికి నడుమ రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించింది.

ఒకప్పుడు తెలుగు తల్లి విగ్రహం ఉన్నచోటు అది. తెలంగాణపై సమైక్య పాలకుల ఆధిపత్య భావజాలానికి నాటి తెలుగు తల్లి ఒక ప్రతీక అయితే, కాంగ్రెస్ ఆధిపత్య భావనకు నేటి రాజీవ్ విగ్రహం ఒక ప్రతీక! తెలంగాణ ఆత్మను అవమానించి, ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టి, పదవుల కోసం పాదాలకు మోకరిల్లే మనస్తత్వాల వికృత క్రీడ ఇది.

నిజానికి దివంగత రాజీవ్‌గాంధీయే బతికి ఉన్నా ఈ దుర్మార్గాన్ని సహించేవారు కాదేమో! ఈ విగ్రహావిష్కరణకు చివరికి రాజీవ్ కుటుంబ సభ్యుల ఆమోదమూ ఉన్నట్టు లేదు. అనేకసార్లు ప్రాధేయపడినా వారు కనికరించలేదు. సరికదా కనీసం అభినందన సందేశమైనా పంపలేదు!

మరెందుకీ తాపత్రయం? మరి దేనికోసమీ ఆత్మవంచన? నాలుగున్నర కోట్ల ప్రజల మనస్సంకల్పాన్ని, పోరుగడ్డ తెలంగాణ బిడ్డల గరిమను అవమానించే ఈ ప్రయత్నం ఎందుకు? పదేండ్లుగా పదిలంగా కాపాడుకున్న తెలంగాణ జ్వాలను పది నెలల్లోనే ఆర్పేయాలన్న ఆరాటం, ఎవరి ప్రయోజనాల కోసం?!

# అమ్మా తెలంగాణమా.. అపరాధం మన్నించుమా!

తెలంగాణ తల్లి విగ్రహాలకు

## క్షీరాభిషేకాలు

**కాంగ్రెస్ సర్కారు చర్యకు నేడు బీఆర్‌ఎస్ నిరసన**



### కంప్యూటర్‌ను పుట్టించిందే రాజీవ్‌గాంధీ

- ఆయన కంప్యూటర్‌ను పరిచయం చేయకుంటే ఐటీ శాఖ ఎక్కడిది?
- కేటీఆర్ ఐటీ మంత్రే కాకపోతుండె
- దేశంకోసం త్యాగం చేసిన చరిత్ర 'గాంధీ' కుటుంబానిది › 2
- రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణ ఆత్మ.. ఢిల్లీకి తాకట్టు



- అమరజ్యోతి, సచివాలయం మధ్య రాజీవ్ విగ్రహమా?
- సోనియాగాంధీ మెప్పు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆతృత
- ఆ స్థలాన్ని పవిత్రభూమిగా కేసీఆర్ మార్చాలనుకున్నరు
- తెలంగాణ తల్లి ఏర్పాటుకు 2023 జూన్‌లోనే డిజైన్
- నాడూ,నేడూ ఏనాడూ రేవంత్‌కు తెలంగాణ సోయి లేదు
- అమరజ్యోతి వద్దకు సందర్శకులను అనుమతించట్లేదేం
- కేసీఆర్ నిర్మించారనే అంబేద్కర్ ఫొటో గ్యాలరీకి తాళం
- కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం రేవంత్ తరం కాదు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపాటు › 2

తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకుంటే

### రాజకీయ సమాధే



అధికారంలోకి రాగానే సకల మర్యాదలతో గాంధీభవన్‌కు రాజీవ్ విగ్రహం తరలిస్తాం: కేటీఆర్ › 2

### ముహూర్తం

మంగళవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-16. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి పగలు 11-44 వరకు. నక్షత్రం: శతభిషం పగలు 1-54 వరకు. వర్జ్యం: రాత్రి 7-32 నుంచి రాత్రి 8-56 వరకు. రాహుకాలం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-59 నుంచి రాత్రి 11-46 వరకు. అమృతకాలం: ఉదయం 7-29 నుంచి ఉదయం 8-54 వరకు, పునర్ అమృతకాలం: తెల్లవారుజామున 3-57 నుంచి తెల్లవారుజామున 5-22 వరకు. అనంత పద్మనాభ వ్రతం, గణేశ నిమజ్జనం.

'వాల్మీకి స్కామ్' పాత్రధారికి

### కీలక పదవి

**కర్ణాటక సర్కారు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు** › 7

### డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం


**గోల్ఫ్ ఆడుతుండగా కాల్పులకు యత్నం** › 7



**కెనడాలో నీట మునిగి హైదరాబాద్ విద్యార్థి మృతి** › 7

### వచ్చే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు › 8

- హెల్త్‌కార్డులూ పంపిణీ చేస్తాం
- జనవరి నుంచి సన్నబియ్యం
- మంత్రులు ఉత్తమ్, పొంగులేటి



# అన్నా.. నెల దాటిందే!



- నోటీసులు ఇచ్చి నెలన్నర గడిచినా చర్యలేవి?
- సీఎం సోదరుడి ఇల్లు ఇంకా కూల్చలేదేమి?
- దుర్గం చెరువు అమర్ కో ఆపరేటివ్ సొసైటీకి గత నెల 8వ తేదీన హైడ్రా నోటీసులు
- ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలు తొలగించాలని రేవంత్ అన్న తిరుపతిరెడ్డికి తాఖీదులు
- నెల గడిచినా అటు కన్నెత్తి చూడని అధికారులు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): చెరువుల ఆక్రమణలు, ఎఫ్టీఎల్ భూముల పరిరక్షణకు మడికట్టుకున్న హైడ్రా.. ఇప్పుడు చేతులెత్తేసింది. పేద, మధ్యతరగతి జనాలు ఉండే నివాసాలపై బుసలు కొడుతూ.. ధనికులు, సంపన్నవర్గాలు, రాజకీయ పలుకుబడి కలిగిన నేతల విషయంలో కోరలు తీసిన పాములా మారిపోయింది. దుర్గం చెరువు పరివాహక ప్రాంతంలో పదుల ఎకరాల్లో విస్తరించిన అమర్ హౌజింగ్ కో ఆపరేటివ్ సొసైటీకి నెల క్రితమే నోటీసులు జారీచేసిన హైడ్రా.. ఇప్పటివరకు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఎందుకు అంటే.. అక్కడ ఉన్నది స్వయానా సీఎం రేవంత్‌రెడ్డి సొంత అన్న ఇల్లు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ›11వ పేజీలో

### ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తా.. రిజెక్ట్!

- హైడ్రా ఎఫెక్ట్‌తో అప్లికేషన్ల తిరస్కరణ
- చిన్న చిన్న కారణాలను చూపి కొట్టివేత
- రాష్ట్రవ్యాప్తంగా 25.7 లక్షల దరఖాస్తులు
- ఇప్పటికే 3 లక్షల అప్లికేషన్ల నిరాకరణ › 11
- తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న అధికారులు

● నేడు వినాయక నిమజ్జనం



**గణనాథుడికి నాగాభరణం**

జగిత్యాల వాణీనగర్‌లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద సోమవారం ఉదయం ఓ నాగుపాము సందడి చేసింది. గణేశుడి విగ్రహం మెడలో చేరికొద్దిసేపు భక్తులను ఇలా అలరించింది.

# గాంధీలు దూరం

- సీఎం రేవంత్‌ను పట్టించుకోని సోనియా కుటుంబం
- రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణకు అందరూ దూరం
- సోనియాగాంధీని పిలుస్తామని ప్రకటించిన సీఎం
- నాలుగైదు సార్లు ఢిల్లీ వెళ్లి కోరినా స్పందన కరువు
- అందుకే సందర్భం లేకుండా హడావుడిగా ఆవిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): 'రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సోనియాగాంధీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తాం. లక్షల మంది రాజీవ్‌గాంధీ అభిమానుల మధ్య విగ్రహావిష్కరణ జరుగుతుంది'.. ఈ ఏడాది ఫిబ్రవరి 14న సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ నిర్వహించిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ సోమవారం సమయం, సందర్భం లేకుండా తూతూమంత్రంగా, హడావుడిగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'గాంధీ' కుటుంబం మొత్తం ముఖం చాటేసింది. రాహుల్, సోనియా, ప్రియాంక.. ఇలా ఆ కుటుంబ అగ్రనేతలెవరూ హాజరు కాలేదు. కనీసం సోషల్ మీడియాలో కూడా అభినందనలు తెలపలేదు. దీంతో ఈ విషయమై కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్‌రెడ్డిని గాంధీ కుటుంబం దూరం పెట్టిందన్నది వట్టి ప్రచారం కాదని.. నిజమేనని ఈ ఘటనతో రుజువయ్యిందని అంటున్నారు. ఈ ఏడాది మార్చిలో బెంగళూరులో జరిగిన రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారని గుర్తు చేస్తున్నారు. కానీ తెలంగాణకు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. చివరికి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ›2వ పేజీలో



తిప్పర్తి శివారులో డీ-40 కాల్వ వద్ద ధర్నా చేస్తున్న వివిధ గ్రామాల రైతులు

## నీట మునిగింది 500 ఎకరాలు.. నీళ్లు లేక ఎండుతున్నది

# 50 వేల ఎకరాలు


- సూర్యాపేట జిల్లాలో వరి సాగుకు కష్టాలు
- ఖమ్మం మంత్రుల నిర్వాకంతో కాల్వకు గండి!
- వరద తాకిడికి నిండా మునిగిన పంటలు
- నేటికీ చోద్యం చూస్తున్న నల్లగొండ మంత్రులు
- కాల్వ గండి పూడ్చేందుకు సర్కారు మీనమేషాలు
- ఇప్పటికే పొలాలకు నీళ్లు రాక 12 రోజులు
- మరో 3 వారాలైనా ఎడమకాల్వకు నీళ్లు కష్టమే!
- నెర్రెలు బారిన పొలాలు.. ఎండుతున్న పంటలు

సూర్యాపేట, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం వద్ద పదిహేను రోజుల క్రితం నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు గండిపడడంతో 500 ఎకరాల్లో వరి పంట మునిగింది. ఇప్పటికీ గండి పూడ్చకపోవడంతో నీటి విడుదలలేని కారణంగా సూర్యాపేట జిల్లావ్యాప్తంగా మరో 30 వేల ఎకరాల్లో వరి పంట ఎండుతున్నది. ఎండాకాలం ఖమ్మం జిల్లాకు నీటిని తరలించేందుకు ఆ జిల్లా మంత్రులు చేసిన దుశ్చర్య కారణంగానే కాగితరామచంద్రాపురం వద్ద గండిపడింది. వారంలో గండి పూడుస్తామని జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించినా ఆచరణకు నోచలేదు. దాంతో నాటుపడ్డ వరి పైర్లు ఎండి నేల నెర్రెలు వారుతున్నది. వారం ›10వ పేజీలో

## ప్రాజెక్టుల స్వాధీనానికే

# కేంద్రం మొగ్గు

- తాజాగా సుప్రీంకోర్టులో జలశక్తి శాఖ అఫిడవిట్
- అప్పగించబోమని అప్పట్లో రేవంత్ సర్కార్ బీరాలు
- 10 నెలలవుతున్నా సాగర్‌వైపు దృష్టిసారించని వైనం
- ఇప్పటికీ సీఆర్పీఎఫ్ ఆధీనంలోనే నాగర్జునసాగర్ డ్యాం



హైదరాబాద్, సెప్టెంబర్16 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌లతోపాటు ఔట్‌లెట్లను స్వాధీనం చేసుకునేందుకు ఇప్పటికే గెజిట్‌ను జారీ చేశామని, అయితే వాటి నిర్వహణకు రూ.200 కోట్ల సీడ్‌మనీని డిపాజిట్ చేయాల్సి ఉన్నదని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. ఈ మేరకు తాజాగా సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ప్రాజెక్టుల స్వాధీనానికి సిద్ధంగా ఉన్నామని ఆ అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. జల విద్యుత్తు ప్రాజెక్టుల నుంచి పూర్తిస్థాయి స్థాపిత సామర్థ్యం మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేయాలని గతంలో తెలంగాణ సర్కారు జీవో 34ను జారీ చేయడం, దానిని రద్దు చేయాలని కోరుతూ ఏపీ సర్కారు కోర్టుకెక్కడం తెలిసిందే. ఆ కేసు విచారణలో భాగంగా ప్రాజెక్టుల అంశంపై అభిప్రాయాన్ని ›10వ పేజీలో

# మంత్రుల కుతకుత

## రేవంత్‌పై క్యాబినెట్ సహచరుల గుర్రు

- ప్రభుత్వ నిర్ణయాల వెల్లడిలో ద్వంద్వ వైఖరిపై ఆగ్రహం
- తమకు చెప్పేదొకటి, బయట చేసేది మరొకటి అంటూ ఫైర్
- ప్రజల దృష్టిలో తమను చులకన చేస్తున్నారంటూ ఆవేదన
- కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం చేయట్లేదని మండిపాటు
- మంత్రులుగా ఉండీ ప్రయోజనం ఏమిటని ఆవేదన
- నేతల మధ్య అగాథంపై కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన క్యాబినెట్ సహచరులు గుర్రుగా ఉన్నారంటూ గాంధీభవన్‌లో చర్చ జోరందుకున్నది. తమను మంత్రులుగా పరిగణించడం లేదంటూ సన్నిహితుల వద్ద వారు గోడు వెళ్లబోసుకుంటున్నట్టు చెప్తున్నారు. ప్రజల దృష్టిలో తమను పిచ్చోళ్లను చేస్తూ ఆయన మాత్రం హీరో కావాలనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇందుకు పలు సంఘటనలను ఉదహరిస్తున్నారు. ముఖ్యమంత్రి లోపల తమతో చర్చించేది ఒకటి.. బయట ప్రకటించేది, అమలు చేసేది మరొకటని వాపోతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీజీపీ నియామకంపై సీఎం రేవంత్‌రెడ్డి పలువురు మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సీవీ ఆనంద్ పేరును ప్రస్తావించగా మంత్రులంతా అందుకు అంగీకరించినట్టు సమాచారం. కానీ ఆ మరుసటి రోజు డీజీపీగా జితేందర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు ›3వ పేజీలో